

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / గురువారం 15 అక్టోబర్ 2026



‘లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’

సక్సెస్ మీట్

‘లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’ కు ఆడియన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది: హర్ష చెముడు

హర్ష చెముడు ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ సూపర్ హిట్ ‘లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’. బాబు డెగాల దర్శకత్వంలో చావన్, శ్రీధర్ చెని, దీపక్ ముస్కాల నిర్మించారు. రాజ్ సుహాస్, ప్రమదేశ్వి క్రియేటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరించారు. అక్టోబర్ 9 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక జుఎ ఔఅలో స్ట్రీమింగ్ అయిన ‘లీస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’ అద్భుతమైన రెస్పాన్స్ తో అదరగొడుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు.

‘డోంట్ స్లీప్’

ఎడ్జ్ అఫ్ ది సీట్ టీజర్

‘డోంట్ స్లీప్’ చాలా కొత్త కథతో వస్తున్న సినిమా. ఖచ్చితంగా సూపర్ హిట్ అవుతుందనే నమ్మకం ఉంది: టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో ఇంద్ర రామ్



మలయాళ దర్శకుడు షామ్‌దత్, యంగ్ హీరో ఇంద్ర రామ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సైకలాజికల్ థ్రిల్లర్ ‘డోంట్ స్లీప్’ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. మమ్ముట్టి నటించిన మలయాళం–తమిళ ద్విభాషా థ్రిల్లర్ ‘స్టీట్ లైట్స్’తో దర్శకుడిగా పరిచయమైన సినిమాటోగ్రాఫర్ షామ్‌దత్ .. ఈ చిత్రంతో తెలుగులో దర్శకుడిగా అడుగుపెడుతున్నారు. ‘చౌర్య పాఠం’ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఇంద్ర రామ్ ఈ సినిమాలో హీరోగా నటిస్తున్నారు. వీ డ్రీమ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వీ చుడామణి నిర్మిస్తున్న ఈ చిత్రం ఆ సంస్థకు ప్రొడక్షన్ నంబర్ 2.

‘భరతవర్ష’ నుంచి

‘అమ్మ కదిలి వచ్చే’ సాంగ్ రిలీజ్



మాచో స్టార్ టి. గోపీచంద్ ప్రతిష్టాత్మక చారిత్రక యాక్షన్ చిత్రం ‘భరతవర్ష’. సంకల్ప్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే అద్భుతమైన విజువల్స్‌తో రూపొందించిన గ్లింప్స్, క్రీ.శ. 642 నాటి నేపథ్యంలో వచ్చిన టైటిల్ టీజర్, పవర్‌ఫుల్ తొలి పాట ‘వీర జయధీర’ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో నవరాత్రుల సందర్భంగా ‘భరతవర్ష’ నుంచి రెండో పాటను ఈరోజు విడుదల చేశారు.

“భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి”

బయోపిక్ మరో శంకరాభరణం అవుతుంది



తన అమృత గాత్రంతో ప్రపంచవ్యాప్తంగా శ్రోతలను దశాబ్దాల పాటు ఉర్రూతలూగించిన సంగీత సామ్రాజ్ఞి, గాయని భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి జీవిత చరిత్రను “భారతరత్న ఎంఎస్ సుబ్బులక్ష్మి” సినిమాగా నిర్మిస్తున్నారు విజనరీ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, రాక్‌లైన్ వెంకటేష్, బన్నీ వాస్. ఈ ప్రెస్టీజియస్ మూవీలో ఎంఎస్ సుబ్బులక్ష్మిగా నేషనల్ క్రష్ రశ్మిక మందన్న నటిస్తున్నారు. టాలెంటెడ్ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్రన్ సంగీతాన్ని అందిస్తున్నారు.